లేదు. సూపెటందు కన్న కన్నీళ్ళుగార్చలేదుగని, ఏగిర్తంగ మల్లెపువ్వు అసొంటి దోతియిడ్సి పారేసి, తన పాత పేలిక జుట్టుకోని పోయింది. ఆ పోరిజేసిన ఈ పనిజూసి రాంరెడ్డి నిఖవ్వనగూలిపోయిండు. ఆపోరి ఎనక్కకుమళ్ళి, మళ్ళా తన నోచెంపపెట్టు పెట్టినా తన కంతనాదాని గాకుండె గని తనదెబ్బకు పల్లెత్తు ఎమరుమాట వల్కకుండ నిలవడ్డ ఆ పోరి ఆడుగ్గుల రాంరెడ్డిదొర ఉన్నికనే గదిలిచ్చి నట్లనిపిచ్చి ఇంటిమొకం బట్టిండు.

నాగి అనంగనె చేతులకలం బట్టి ఊరిమీద పెత్తనంజరిపే కరణం దగ్గెరి నుండి ముల్లుగట్ట సేతపట్టి ఊరిసుట్టు గస్తిదిర్గె కావలి, మస్తూరోని దాంక అదోటిరుబుగుఊ, బుగు లసిగాదు గని ఓతీరు తినస్తారము. ఊరన్నడూరు ను ఉగిచ్చే ఈనాగి యెవరు? మూడుపువ్వు లెత్తున్న మూసిన ముత్తెమా? కోట్ల మెరిసి ఏట్లదేలె కొర్విదయ్యమా? కండ్ల పడకుండ మణిషినెత్తురు దాగె అనుమానపిశాచమా? ఉన్నోళ్ళ హాండీలు నింపి ప్యాదోళ్ళను సాగనంపే కరువా? అంతే కాదు. అదో దిక్కులేని ప్యాదరాలు గొల్లమల్లి చిన్నబిడ్డ. యా టక్కులు తాకట్లు తెలువనివడ్డిగాల్లోడు సాయిగాడు. వాణిబతు కంత గొర్లగాసుకుంట గట్టుకే వొప్పజెప్పిండు. వాణపెండ్లాం మల్లి తన కిందికిసీళ్ళొచ్చినా అవుతలికి లేసే తెలివిడి గుడలేని తిక్కది. సాయిగా డుండంగ మల్లి, మల్లిపిల్లలు కట్టోడ్యే పిడ్డో ఏరుకోని, కలో గంజోదాగి ముదురు కుంటుండిరి గని, ఆ సద్మ సీకట్ల గట్టు దిగి రాంగ, యా పురుగుముట్టిందో, ఏందో, ఆయింత సాయిగాడు గుటుక్కమన్నడు. నెత్తినీడవోంగనె వడదెబ్బలకు కరువా? అన్నట్లు మల్లి నెత్తిమును గోలెఉన్న సాయిగాడు కాలంజేసినంక మల్లి కాపిరం కంపల పడ్డది. మల్లి పొట్టకు సిప్పెడు గంజి లేకపోయినా, పొట్టనిండ పుట్టెడు పిల్లలు.

